ఏమి జీవితాలు

(స్త్రీపాత్రలేని నాటిక)

రచన:

గన్నిశెట్టి వెంకటేశ్వరరావు

ప్రకాశకులు:

ఉదయ సాహితి పబ్లికేషన్స్,

విజయవాడ-1

ప్రథమ ముద్రణ
1960

వెల :
రు. 0–75

ముద్రణ :
శ్రీ సరస్వతీ ప్రెస్,
విజయవాడ_1

ఇందులోని పాత్రలు

సుబ్బారావు :	ఒక అభ్యుదయ రచయిత వయస్సు		30 సం॥
సూర్యం :	సుబ్బారావు స్నేహితుడు	,,	26 సం॥
సుబ్రహ్మణ్యం :	సుబ్బారావు బంధువు	,,	35 సం॥
రామమూర్తి :	సుబ్బారావువుంటున్న ఇంటియజమాని	,,	40 సం॥
మునుగేశఅయ్యరు :	హోటలు యజమాని	,,	35 సం॥

ఇంకా సబిన్స్పెక్టరు, కానిస్టేబిల్

కాలం : వర్తమానం.

స్థలము : మద్రాసు పట్టణంలో, ఒక మామూలు యింటిలో ఒక చిన్నగది.

గమనిక:

ఈ నాటికకు సంబంధించిన ప్రింటింగ్, పబ్లిషింగ్ హక్కులు ఉదయసాహితి పబ్లికేషన్స్, విజయవాడ_1 వారివి. మిగిలిన స్టేజ్ వగైరా హక్కులు గన్నిశెట్టి వెంకటేశ్వరరావు, అత్తోట, తెనాలి తాలూకా వారికి చెందివున్నవి.

[సుబ్బారావు, సూర్యంలు వుంటున్న గది. గదిలో సామానంతగా లేదు. ఒకప్రక్కగా రెండు పాత ట్రంకులు, మంచినీళ్ళ కూజా, గ్లాసు, కొన్ని షర్టులు, పైజామాలు, లాల్చీలు, రెండు తువ్వాళ్ళు వాకిలికి వ్రేలాడుతున్నాయి. గది మధ్యలో చాప పరిచివుంది. ప్రక్కనే ఒక బెడ్డింగు. రెండు దుప్పట్లువున్నాయ్. ట్రంకులమీదా విడిగానూ కొన్ని పుస్తకాలు, మేగ్జైనులు చిందరవందరగా పడివున్నాయి.

సుబ్బారావు చాపమీద కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాడు. చేతిలో పుస్తకం తెరిచేవుంది. కాని అతనిదృష్టి దానిమీదలేదు. కొంచెంసేపలా కూర్చున్నతర్వాత చిరాగ్గాలేచి పుస్తకం దూరంగావిసిరేసి, వాకిలి దగ్గరకెళ్ళి చూచాడు. నిరాశతో తిరిగివచ్చి చాపమీద కూర్చున్నాడు. చాపమీద పడివున్న సిగరెట్ పెట్టెఅందుకొని చూచాడు. ఖాళీగావుంది. కోపంగా విసిరిపారేశాడు. తిరిగి వాకలిదగ్గరకెళ్ళి చూచివచ్చి, పిచ్చిగా గదంతా పచార్లుచేస్తున్నాడు. బయటనుండి "సుబ్బారావ్" అని కేకవినిపించింది. త్రుళ్ళిపడ్డాడు. మొఖాన చెమట తుడుచుకుంటూ రెండడుగులు ముందుకువేశాడు.

ఇంటి యజమాని రామమూర్తిగారు లోపలికివచ్చాడు. గ్లాస్కోపంచె, సిల్కులాల్చీ, కళ్ళజోడు, నీట్ గామడిచిన క్రాపు. మాంచి హుందాగావున్నాడు.

ఆయన్ని చూడగానే సుబ్బారావుగుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయ్.]

సుబ్బారావు :

నమస్కారం రామ్మూర్తిగారూ! కూర్చోండి. (చూపి స్తాడు)

రామ్మూర్తి :

(ప్రతినమస్కారము చెయ్యకుండానే) ఈ మర్యాదల కేంలే! వచ్చినపని పూర్తిచేసి పంపితే.....

సుబ్బారావు :

క్షమించండి రామ్మూర్తిగారూ! మొన్నటినుంచీ విశ్వ ప్రయత్నం చేస్తున్నాం.

రామ్మూర్తి :

కాని ఫలితం శూన్యమంటావా? ఇదేమన్నా మర్యా దగా వుందటయ్యా?

సుబ్బారావు :

(జాలిగా) ఆగినన్నాళ్ళు ఆగారు. ఇంకో నాలుగురోజులు ఓపికపట్టండి. మీబాకీ పూర్తిగా యిచ్చేస్తాం.

రామ్మూర్తి :

(తీవ్రంగా) ఇదుగో సుబ్బారావ్! ఓర్పుకూడా హద్దుగా వుండదయ్యా! పదిరోజులా? పదిహేను రోజులా? నాలుగు నెలలాగానే! ఇంకెన్నాళ్ళయ్యా? నేను మంచివాణ్ణి కాబట్టి సరి పోయింది. గానీ. మరొకడైతే యెప్పుడో బయటకుగెంటేవాడు! తెలిసిందా?

సుబ్బారావు :

నేను మాత్రం చేతులో లేకగాని, వుంటే యిస్తా

ళ్ళప్రతీమా చెప్పండి? ఎలాగయినా సరే యీ నెలాఖరు నాటికి మీ బాకీ పూర్తిగా యిచ్చేస్తాం లెండి.

రామ్మూర్తి :

ఈ విధంగా యెన్నిసార్లు చెప్పావయ్యా?

సుబ్బారావు :

ఈదఫా అలా జరగదు లెండి.

రామ్మూర్తి :

అని గ్యారంటీ ఏమిటాని? చూడు సుబ్బారావ్. లేదో మంచికుర్రాళ్ళని అందులోనూ నీవు మన ఊరివాడవని, యిన్నాళ్ళూ సర్దుకుపోయ్యాను. ఇక లాభంలేదు. ఈ క్షణాన నాఅద్దె మొత్తంయిస్తే సరే వుంది. లేకపోతే గది ఖాళీ చెయ్యాల్సిందే!

సుబ్బారావు :

మీరు రావిధంగా ఖచ్చితంగా మాట్లాడితే నే నేం చెప్పను! నా పరిస్థితి మీకు తెలియందేముంది చెప్పండి?

రామ్మూర్తి :

నా పరిస్థితులుమాత్రం ఆలోచించొద్దూ? రేపు పదింటి లోగా టాక్సు కట్టకపోతే, కార్పొరేషను వాళ్ళు చెంబూ తప్పెలా బయటేస్తారు తెలిసిందా?

సుబ్బారావు :

ఉన్నవారు. ఎట్లాగయినా సర్దుకోవచ్చు.

రామూర్తి :

ఆఁ! వున్నవాళ్ళనే! ఈ క్షణాన చేతిలో దమ్మిడీటాకా

ఇస్తున్నాను.

సుబ్బారావు :

నెలాఖరువరకూ ఓపికపట్టండి. తప్పకుండా ఇస్తాను.

రామమూర్తి :

(కటువుగా) ఇదుగో సుబ్బారావ్! ఆఖరుమాటగా చెబుతున్నా: ఎల్లుండి సాయంత్రంలోగా నా అప్పు సొమ్మంతా వడ్డీతో ఇస్తే సరేవుంది. లేకపోతే తర్వాత జరగాల్సింది జరుగుతుంది. ఆఁ! (విసురుగా వెళ్ళిపోయాడు. సుబ్బారావు ఆలాగే నిశ్చేష్టుడై నిలబడిపోయాడు. సూర్యం వంటింటిలోనుండి వచ్చాడు. పాత పేంటు, మాసిపోయిన షర్టు, తలంతా రేగిపోయి. "ఉస్!" అంటూ వచ్చి చాప మీద కూలబడ్డాడు.)

సూర్యం :

ఏం, రామమూర్తి వచ్చి వెళ్ళాడనుకొంటా?

సుబ్బారావు :

ఊఁ.

సూర్యం :

ఏం చెప్పి పంపావ్?

సుబ్బారావు :

నెలాఖరులోగా ఇస్తానని చెప్పాను.

సూర్యం :

అమ్మయ్య! నాలుగురోజులవరకూ ఆయన యుద్ధం ప్రకటించడన్నమాట!

సుబ్బారావు :

ఎల్లుండి సాయంత్రంలోగా యివ్వకపోతే రూం ఖాళీ చేయిస్తానన్నాడు.

సూర్యం :

ఆ! పోనీయ్ అదీ మంచిదే! నాలుగు నెలల అద్దె తప్పుతుంది.

సుబ్బారావు :

రూం లేకపోతే ఎక్కడుంటాంరా!

సూర్యం :

ఏం, ఆ రూపాయలెక్కడ తెద్దాంరా?

సుబ్బారావు :

పక్కిళ్ళకెళ్లిపోవుంది నీ తెలివి.

సూర్యం :

కాకపోతే తెచ్చికట్టరా బాబూ నాదేం పోయ్యింది.

సుబ్బారావు :

సరే గాని, నువ్వెళ్ళిన పనేమయ్యిందిరా?

సూర్యం :

అదే సుబ్బారావ్! మనం బుద్ధిలేక తిరుగుతున్నాం గాని, మనకిప్పిచ్చేవాడెవడ్రా ఈ మద్రాసు నగరంలో?

సుబ్బారావు :

మరేం చేద్దాంరా?

సూర్యం :

జపం చేద్దాం.

సుబ్బారావు :

(దగ్గరగావచ్చి) జేబులో సిగరెట్టేమయినా...

సూర్యం :

ఈ రెండు మూడు బజార్లలో కొత్తగా కొట్టైవడూ పెట్ట లేదురా!

సుబ్బారావు :

హుఁ! (సూర్యం ప్రక్కనే చతికిలబడ్డాడు నీరసంగా)

సూర్యం :

అరే సుబ్బారావ్?

సుబ్బారావు :

(ఏమిటన్నట్టు చూచాడు.)

సూర్యం :

మనం తిండి తిన్న దెప్పుడ్రా?

సుబ్బారావు :

కొద్ది రోజుల కిందటనుకొంటా.

సూర్యం :

తిరిగి తినేదెప్పుడు?

సుబ్బారావు :

దొరికినప్పుడు.

సూర్యం :

ఎన్నాళ్ళురా ఈ విధంగా?

సుబ్బారావు :

ఏం చేద్దామంటావు.

సూర్యం :

ఛీ! ఏం బ్రతుకులురా మనవి! దరిద్రపు బ్రతుకులు. ప్రొద్దుటినుంచీ కాఫీనీళ్ళుకూడా గతిలేకపోయింది.

సుబ్బారావు :

విచారించకురా తమ్ముడూ! రచయితయిన ప్రతివాడికీ కష్టాలు తప్పవు. ఏ రచయితా సుఖంగా బ్రతకటం జరగదు. అలా బ్రతకగలిగితే వాడసలు రచయితేకాలేడు.

సూర్యం :

మనమేదో కొత్తవ ఆశయాలంటూ పడి చస్తున్నాం గాని, బ్రతికేవాళ్ళంతా సలక్షణంగానే బ్రతుకుతున్నారురా!

సుబ్బారావు :

అయితే ఏం చేద్దామంటావ్. జేబులు కత్తిరిద్దామా?

సూర్యం :

ఆc. అదే మంచిపనేమోలే! కడుపు కాల్చుకోవటం చచ్చేకన్నా.

సుబ్బారావు :

చూడు సూర్యం! వంటరిగాడివి నువ్వే యిలా దిగజారిపోతే నా సంగతేమిటి చెప్పు!

సూర్యం :

అదే నా విచారంకూడా. నాకూ వెనక తల్లీ, తండ్రీ అంటావుంటే, తిన్నా తినకపోయినా ధైర్యంగా వుండేవాణ్ణి. నా అనేవాళ్ళు లేరనే నేను బాధపడుతున్నాను.

సుబ్బారావు :

నీ సలహా అనుకుంటాను. కాని నా సంగతి – ఇద్దరు పిల్లలూ, పెళ్ళీడుకువచ్చిన చెల్లెలు, ముసలితండ్రీ. మా నాన్న ఎంతకష్టమిచ్చాడు ఆ సంసారాన్ని ఈడ్చుకొస్తున్నాడో ఆయనకే తెలియాలి. పిల్లల చదువులు, ఆడపిల్ల పెళ్ళి సమస్య – నన్ను పెంచి పెద్దవాడ్ని చేశాడు. నా చదువు సంధ్యలతో ఆ యిల్లు గుల్లయిపోయింది ఇంత వాడ్నయిన కొడుకును నేనుంగ కూడా, ముసలితనంలో ఆయన కేవిధంగానూ సహాయపడ లేక పోతున్నాను. ఈ వయస్సులో ఆయనెంతగా కుమిలిపోతున్నాడో తలుచుకుంటే గుండెలు బ్రద్దలవవూ?

సూర్యం :

క్షమించరా. ఏదో మాట వరసకన్నానేగాని, నీ పస్థితి నాకు తెలియందా?

సుబ్బారావు :

అంతవరకయితే ఫర్వాలేదు. "తను దూరకంత లేదు. తన మెడకో డోలు" అన్నట్లు, నాకు తోడు పెళ్ళాం, ఇద్దరు పిల్లలు వాళ్ళను పోషించలేక పుట్టింటిదగ్గర దిగవిడిచాను. అప్పట్లో, నేనేదో బి. ఏ., చదివానుగదా, ఏ కలెక్టరునో వెలగబెడతానని మా మేనమామ, నాకిప్పుడు పెళ్ళివద్దు మొర్రోఅంటున్నా వినక, మా అమ్మ చావు బ్రతుకుల్లో వుండగా ఆమె సంతృప్తికనే నెపంతో తన కూతుర్ని నా మెడ కంటగట్టాడు బలవంతంగా. ఇప్పుడు నా గడ్డురోజులు కూడా తెలిస్తే పోషించలేనన్నా స్పృహించి, నే నొక్క అప్రయోజకుడననీ, కూతుర్ని

గొంతు చెవులారా కోసుకొన్నాననీ ఏడుస్తున్నాడు.

సూర్యం :

హుఁ! బాగుంది!

సుబ్బారావు :

ఇక నేను, అప్పట్లో ఏదో పెద్ద రచయితనై పోదామని, ఉద్యోగం విషయంలో నిర్లక్ష్యం చేశాను. ఇప్పుడు ఉద్యోగం కావాలంటే దొరకదు. రచయితగానా బ్రతకలేకపోతున్నాను. "ఉభయ భ్రష్టత్వం ఉపరి సన్యాసం" లాగయ్యింది బ్రతుకు.

సూర్యం :

ఏమిటోరా వెధవ జీవితాలు! ఎవరో అన్నట్లు "గతం అంటే కారు చెగటు – రేపంటే తగనిభయం" అన్నట్లున్నయ్ మన బ్రతుకులు. (ఒక్క-క్షణం ఇద్దరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు).

సూర్యం :

ఇక జరగాల్సిందేమిట్రా?

సుబ్బారావు :

అదే అర్థంగాకుండావుంది.

సూర్యం :

తిన్నా తినకపోయినా, బాకీలబెడద లేకపోతే హాయిగా బ్రతకొచ్చు. బజారుకెళ్ళాలంటే భయంగావుంది, బాకీలవాళ్ళెక్కడపట్టుకొంటారోనని.

సుబ్బారావు :

రామ్మూర్తిగారి నాపటం యిక కష్టమయ్యేట్లుందిరా!

సూర్యం :

ఏది తప్పనతించిలే! అన్నీ అట్లాగేవున్నయ్! సరేగాని మొన్న రాసిన ఆ రెండుకథలూ ఎవరికైనా యివ్వకపోయినా నాలుగుడబ్బులొచ్చేయేమో!

సుబ్బారావు :

ఏమని తీసుకొంటున్నార్రా? అంతా అవినీతినీ, హాస్యాలను ప్రోత్సహించే చవుకబారు డిటెక్టివ్ ప్రవాహంలో నేసుకొట్టుకపోతున్నారు. అభ్యుదయ వాదులమని చెప్పుకొంటున్న పత్రికలుకూడా అసభ్యమైన చవుకబారు సాహిత్యాన్నే ప్రచురిస్తున్నారు. ఇక పత్రికలకు సంప్రదాయమంటే డబ్బుచేస్కో అన్నమాటేమానుకొన్నారు పత్రికలవాళ్ళు.

సూర్యం :

ఏమైపోదాంరా యిక? నాకా ఈ జన్మలో ఉద్యోగం దొరుకుతుందనుకోవటం పొరపాటేమోననిపిస్తోంది. నీ రచనలు ఎవ్వరూ దమ్మిడీయిచ్చి కొనేనాథుడు కనుపించడు. (కొంచెం ఆగి) నిన్న మాబావ ఖచ్చితంగా రాశాడు.

సుబ్బారావు :

ఏమని?

సూర్యం :

(జేబులోనుంచి కవరుతీసి చదువుతున్నాడు)

"చిరంజీవి సూర్యానికి! నీవు ప్రతినారీ డబ్బుకోసం నామీద విరుచుకుపడితే నేనేం చెయ్యలేను. నా పరిస్థితులు చాలా విషమంగా వున్నయ్యి. మీ అక్కయ్యకు వంట్లో

బాగుండటం లేదు. పిల్లలక్కూడా జ్వరాలు తగుల్తున్నాయి. నా సంపాదనంతా డాక్టర్లకే సరిపోతున్నది. ఈస్థితిలో నీకేమీ సహాయం చెయ్యలేనని ఖచ్చితంగా రాయవలసివచ్చినందుకు బాధపడుతున్నాను. ఇకమీదట డబ్బుకోసం నాకు రాయకన్నా. గ్రహించవలెను. నీ బావ"

సుబ్బారావు :

బాగుంది! కాకపోయినా ఎవరయితేమాత్రం ఎంతకాలమూ మోస్తూంటారులేరా! నిత్యం చచ్చేవాడికెవ్వాళ్ళేడుస్తారన్నట్లు.

సూర్యం :

నిజంగా, మా బావ యిలా రాశాడంటే ఏమనుకోవాలో అర్థంగావటంలేదు. ఆయన దిక్కూ మొక్కూ లేకుండా అల్లాడుతుంటే మా నాన్న దగ్గరకుతీసి, చదువు చెప్పించి, ఉద్యోగమిప్పించి, మా అక్కనిచ్చి పెళ్ళిజేశారు. మా స్థితి బాగున్నన్నాళ్ళు మమ్మల్ని దోచుకుతిని, యిప్పుడిలా మారటం ఆయనకు న్యాయమేనా?

సుబ్బారావు :

గతాన్ని మరువగలిగిన ధీరులకే రోజులురా బాబూ!

సూర్యం :

(గాద్గదికంగా) ఏమిటోరా వెధవజీవితం! ఒక్కోసారి ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తూంటుంది.

సుబ్బారావు :

అది సాధ్యమయితే నే నిప్పటికెన్నిసార్లో చచ్చివుండాల్సింది! (బయటనుండి "సుబ్బారావుగారూ!" అని కేక)

సూర్యం :

ఇదెక్కడిదో కొత్తఘటంలాగుందే.

(లేచి వాకిట్లోనికెళ్ళాడు. బయట వ్యక్తి: 'సుబ్బారావు గారు ఉన్నారాండీ?')

సూర్యం :

ఉన్నారు. రండి.

(సుబ్రహ్మణ్యం లోనికొచ్చాడు. ఖద్దరు పంచె, షర్టు, చేతిలో లెదర్ బేగ్, బెల్టుబూటు వేశాడు.)

సుబ్బారావు :

ఓ మీరా! రాండన్నయ్యగారూ. ఎప్పుడొచ్చారు?

సుబ్రహ్మణ్యం :

ఉదయం మెయిల్లో దిగాను. కులాసాగా వుంటున్నావా?

(చాపమీద కూర్చున్నాడు.)

సుబ్బారావు :

ఏదో ఇలా వున్నాను. అక్కడంతా కులాసేనా?

సుబ్రహ్మణ్యం :

ఆహా.

సుబ్బారావు :

(సూర్యం వంకచూచి) వీరు నా భార్యకు మేనమామవుతారు. పేరు సుబ్రహ్మణ్యంగారు.

సూర్యం :

నమస్కారమండీ.

సుబ్రహ్మణ్యం :

నమస్కారం. మీరు ...

సూర్యం :

నేనూ సుబ్బారావు కలిసి చదువుకొన్నాంలెండి. ఇక్కడా ఇద్దరం కలిసేవుంటున్నాం. నాపేరు సూర్యం.

సుబ్రహ్మణ్యం :

సంతోషం. అయితే సుబ్బారావ్ ప్రస్తుతం నువ్వేం చేస్తున్నట్లు?

సుబ్బారావు :

కాళీగానే వుంటున్నాను.

సుబ్రహ్మణ్యం :

నేను రాత్రికే వెళ్ళిపోవాలి.

సుబ్బారావు :

ఆదేమిటి?

సుబ్రహ్మణ్యం :

కొంచెం అర్జంటు పనులున్నయి. నీతో కొంచెం మాట్లాడాల్సిన అవసరముంది. (సూర్యంవంక చూచాడు.)

సూర్యం :

(గ్రహించి) నేను స్నానంచేసి వస్తారా. (తువ్వాలు తీసుకొని దొడ్లోకి వెళ్ళాడు.)

సుబ్రహ్మణ్యం :

(సర్దుకొని కూర్చుని) చూడు సుబ్బారావ్! ఏదో ఆశలు పెట్టుకొని ఎన్నాళ్ళిలా అవస్థలు పడతావ్?

సుబ్బారావు :

ఏం చెయ్యమంటావు?

సుబ్రహ్మణ్యం :

(బతుకు తెరువు కేదో ఒకటి చూసుకోవాలిగాని, కూడు పెట్టకురాని ఈ కవిత్వాన్ని నమ్ముకొని, నువ్వు అవస్థపడటం వాళ్ళందర్నీ అవస్థపెట్టటం తప్ప ప్రయోజనమేమిటి చెప్పు?

సుబ్బారావు :

బ్రతకటానికి వేరే మార్గముంటే నేను కాదన్నానా చెప్పండి?

సుబ్రహ్మణ్యం :

అక్కడ మా బావ స్థితి చూద్దామంటే మరీ అధ్వాన్నంగావుంది. పిల్లాజెల్లా జంఝాటం ఎక్కువయ్యింది. ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం జాస్తయ్యాయి. ఈ స్థితిలో ఆయన సంసారాన్నీదటమే కష్టమవుతోంది. పైగా అక్కడ నీ పెళ్ళాం పిల్లలు ... ఇలా గడుపుతున్నానని మరో విధంగా అనుకోకు. నిజంగా మీ మామగారు చాలా కష్టపడుతున్నారు. కన్నబిడ్డని కాదని ఎలాగంటారు? కాని ...

సుబ్బారావు :

(చిరాకేసింది) అర్థమయిందిలెండి. నాకూ కష్టంగానే వుంది, భార్యాబిడ్డల్ని ఎక్కడో వదిలి, యిక్కడ ఒంటరిగా వుండటం ...

సుబ్రహ్మణ్యం :

అదే, నేను చెప్పేదికూడా. కష్టమో, సుఖమో భార్యా

భర్తా బిడ్డలూ ఒకేచోట వుండటం బాగుంటుంది. తిన్నా తినక పోయినా ఆత్మీయులు దగ్గర వుంటే అదొక సంతృప్తి!

సుబ్బారావు :

మీరు చెప్పింది నిజమే. కాని, యిప్పుడు తిన్నా, తినక పోయినా వంటరిగాణ్ణి కాబట్టి సరిపోతూంది. వాళ్ళను తీసుకొచ్చి నాతోపాటు వాళ్ళనుకూడా పస్తులతో మాడ్చి చంపటం సబబా చెప్పండి!

సుబ్రహ్మణ్యం :

అదీ నిజమే! కాని, మా బావది మరీ గొడవగావుంది. ఏం చెయ్యాలోనికి తోచటంలేదు. పోనీ ఒకపని చెయ్యరాదూ!

సుబ్బారావు :

ఏమిటది?

సుబ్రహ్మణ్యం :

మీ నాన్నగారూ, పాపం పెద్దవారయి పోయ్యారుగా! నీవుకూడా యింటికేచేరుకొంటే, ఈ పెద్దతనంలో ఆయనను కాస్త తోడుగా వుండొచ్చుగా?

సుబ్బారావు :

(కోపం వచ్చింది. తమాయించుకొని) ఏం సలహా యిచ్చారండీ! నాకే పనిలేనప్పుడు ముసలితనంలో అసలే సతమతమవుతున్న నాన్నగారి నెత్తిన నాబరువుకూడా వెయ్యటం న్యాయమేనా?

సుబ్రహ్మణ్యం :

సరే నీయిష్టం. నువ్వేం తెలివితక్కువ వాడివికాదుగా

ఒకళ్ళతో చెప్పించుకోవటానికి! నీ మంచి చెడ్డలు నువ్వే ఆలోచించుకో. (సర్దుకొంటూ) మరి నేను వెళ్ళొస్తాను. బావకేం చెప్పమంటావ్.

సుబ్బారావు :

ఏముందండి చెప్పేందుకు! ఇక్కడ సినిమా కంపెనీల్లో ప్రయత్నం చేస్తున్నాను. ఏదయినా కొంచెం ఆధారం దొరక గానే ఫేమిలీ తీసుకొచ్చుకొంటానని చెప్పండి.

సుబ్రహ్మణ్యం :

(సకిలించి) చూడు సుబ్బారావ్! నువ్వు కష్టపడతావని నీతో చెప్పలేకపోతున్నాను...నిజంగా మా బావకు నీమీద చాలా కష్టంగావుంది. ఈ నెలాఖరునాటికి నువ్వు భార్యా బిడ్డల్ని తెచ్చుకోకపోతే, ఆయన స్వయంగావచ్చి దిగబెట్టి వెళతానని చెప్పమన్నాడు.

సుబ్బారావు :

(అదిరిపోయ్యాడు. రోషంకూడా వచ్చింది) సరే! ఆయనకా శ్రమక్కర్లేదని చెప్పండి. నెలాఖరులోగా నేనేవచ్చి వాళ్ళను తీసుకొస్తాను.

సుబ్రహ్మణ్యం :

(నసుగుతో) నువ్వు ఈ స్థితిలోవుండగా, అలా ఖచ్చితంగా మాట్లాడటం బావకు సబబు కాదనుకో. అయినా ఆయన యిబ్బందులు ఆయనవి. ఏంచేద్దాం!

(హోటలు యజమాని ముకుగోశయ్యరు వచ్చాడు. అడ్డకట్టూ, పొట్టిచొక్కా, ఆకూవక్కా నములుతూ వచ్చాడు.

ఆ మన్ను చూడగానే సుబ్బారావుగుండెల్లో రైళ్ళు పరు గెత్తాయి.)

సుబ్బారావు :

(లేనినవ్వు తెచ్చుకొని) నమస్కారం. ఇలావచ్చారేమిటి?

మురుగేశఅయ్యరు :

ఎన్నయ్యా? రొంబ పెరియమడుసులుదా వుండారే! ఇగో, నాలుకుదా దుడ్డు యిత్తుమని సెప్పి, పదునంజిదినం అయి పోచ్చే!

సుబ్బారావు :

(సుబ్రమణ్యం వంక చూపి సైగ జేస్తాడు.)

మురుగేశఅయ్యరు :

(అదేమీ పట్టించుకోక) ఇందమాదిరి నిండా మోసగాళ్ళనితలిస్తే అసలు అరువు ముడియాదని సెప్పివుందుమే!

సూర్యం :

(లోపలనుండివస్తూ) వణక్కంసార్!

మురుగేశఅయ్యరు :

ఎన్నయ్యా? వణక్కందానిండా సెబితే అయిపోచ్చా? ముడ్డయ్యా దుడ్డు?

సుబ్బారావు :

రేపు ఇస్తాం వెళ్ళిరండి.

మురుగేశఅయ్యరు :

ఎన్న రేపయ్యా? ఇందమాదిరి రెండు మాసాలద పూడ్సింది.

కృతజ్ఞతతో చెప్పించుకోవటానికి! నీ మంచి చెష్టలు నువ్వే ఆలో చించుకో. (వెళ్తోంటూ) మరి నేను వెళ్ళొస్తాను. బావకేం చెప్పమంటావ్.

సుబ్బారావు :

ఏముందండీ చెప్పేందుకు! ఇక్కడ సినిమా కంపెనీల్లో ప్రయత్నం చేస్తున్నాను. ఏదయినా కొంచెం ఆధారం దొరక గానే ఫేమిలీ తీసుకొచ్చుకొంటానని చెప్పండి.

సుబ్రహ్మణ్యం :

(శకిలించి) చూడు సుబ్బారావ్! నువ్వు కష్టపడతావని నీతో చెప్పలేకపోతున్నాను..నిజంగా మా బావకు నీమీద చాలా కష్టంగావుంది. ఈ నెలాఖరునాటికి నువ్వు భార్యా బిడ్డల్ని తెచ్చుకోకపోతే, ఆయన స్వయంగావచ్చి దిగబెట్టి వెళతానని చెప్పమన్నాడు.

సుబ్బారావు :

(అదిరిపొయ్యాడు. కోపంకూడా వచ్చింది) సరే! ఆయ నకా శ్రమఖ్ఖర్లేదని చెప్పండి. నెలాఖరులోగా నేనేవచ్చి వాళ్ళను తీసుకొస్తాను.

సుబ్రహ్మణ్యం :

(నసుగుతూ) నువ్వు ఈ స్థితిలోవుండగా, అలా ఖచ్చి తంగా మాట్లాడటం బావకు సబబు కాదనుకో. అయినా ఆయన ఉద్దేశ్యాలు ఆయనవి. ఏంచేస్తాం!

(కోటలు యజమాని మునగోళయ్యరు వచ్చాడు. [illegible], పొట్టిలాగు, అంగవస్త్రం సవరిస్తూ వచ్చాడు.

ఆ మనిష్ని చూడగానే సుబ్బారావుగుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి.)

సుబ్బారావు :

(లేనినవ్వు తెచ్చుకొని) నమస్కారం. ఇలావచ్చారేమిటి?

మురుగేశఅయ్యరు :

ఎన్నయ్యా? రొంబ పెరియమనుసులుడా వుండారే! ఇదో, నాలుకుదా దుడ్డు యిత్తుమని సెప్పి, పదునంజిదినం అయిపోచ్చే!

సుబ్బారావు :

(సుబ్రమణ్యం వంక చూపి సైగజేస్తాడు.)

మురుగేశఅయ్యరు :

(అదేమీ పట్టించుకోక) ఇందమాదిరి నిండా మోసగాళ్ళనితలిస్తే అసలు అరువు ముడియాదని సెప్పివుందుమే!

సూర్యం :

(లోపలనుండివస్తూ) వణక్కంసార్!

మురుగేశఅయ్యరు :

ఎన్నయ్యా? వణక్కందానిండా సెబితే అయిపోచ్చా? దుడ్డెయ్యా దుడ్డు?

సుబ్బారావు :

రేపు ఇస్తాం వెళ్ళిరండి.

మురుగేశఅయ్యరు :

ఎన్న రేపయ్యా? ఇందమాదిరి రెండు మాసాలద పూస్సింది.

సూర్యం :

రేపు గట్టిగా యిస్తాంలెండి. మనీ అండ లేదా.

మురుగేశఅయ్యరు :

అదెల్లా ముడియాదప్పా. ఈ ప్రొద్దు నాకు [illegible] [illegible] వేల. నానుదాకెదంవలె.

సుబ్బారావు :

నిల్చున్న ఫళాన ఎక్కడనుండి వస్తుందయ్యా [illegible] ?

మురుగేశఅయ్యరు :

అది ఎనక్కెన్న తెరియుం? అప్పొ [illegible] [illegible] ప్రొ[illegible] [illegible]దా తీస్తుండె. ఎన్నయ్యా నింజా [illegible] [illegible] ఇయ్యటుం తెరియవద్దా?

సూర్యం :

తెలుసులేవయ్యా. రేపు యిస్తామంటున్నాంగా. ఇ[illegible] ఆదివారం. చెక్కు మారలేదు.

మురుగేశఅయ్యరు :

అహాహాహా! పెరియ బాంకరుదా సొల్లితెనే! [illegible] పక్క- కుడు. నానుదా సొమ్ము సేద్దును.

సూర్యం :

(పచ్చివెలక్కాయ గొంతున పడ్డట్లయింది).

సుబ్రహ్మణ్యం :

(లేచి నిలబడి) ఎంతివ్వాలండి?

మురుగేశనయ్యరు :

ఇరువత్తంజి రూపాయిదా.

సుబ్రహ్మణ్యం :

చేపిస్తామంటున్నారుగా వెళ్ళిరండి.

మునగేశఅయ్యరు :

ఇందపూాదిరి ఎన్ని సార్లు సెప్పివుండలేదు?

సుబ్బారావు :

(చిరాగ్గా) శేవు తప్పకుండా యిస్తామంటుంటే ఎం ని గోల గొడవచేస్తాను?

మునగేశఅయ్యరు :

అదెల్లా ముశియాదప్పా. ఇప్పుడుకట్టాయం సుద్ద యిపల లె. నానుదా వెళ్ళవలె. (పంచె బిగించాడు).

సుబ్రహ్మణ్యం :

(ఆదుర్దాగా) మరి నేను వెళ్ళివస్తా సుబ్బారావ్. కొంచెం బజారుపనుంది.

సుబ్బారావు :

మంచిదండి.

సుబ్రహ్మణ్యం :

వస్తా! సూర్యంగారూ!

సూర్యం :

అలాగేనండి.

సూర్యం :

ఆలాగేనండి. (సుబ్రహ్మణ్యం వెళ్ళిపోయాడు. సుబ్బా రావు కృంగిపోయి చేతులు పట్టాడు.)

సూర్యం :

రేపు గట్టిగా యిస్తాంలెండి. మనీ అందలేదు.

మురుగేశఅయ్యారు :

అదుల్లా ముడియాదప్పా. ఈ ప్రొద్దు నాదగ్గ [illegible]
[illegible]. నానుదా కదలవలె.

సుబ్బారావు :

నిల్చున్న ఫళాన ఎక్కడనుండి వస్తుందయ్యా [illegible]?

మురుగేశఅయ్యారు :

అది ఎనక్కెన్న తెరియుం? అవ[illegible] [illegible] [illegible]
[illegible]దా తీస్తుండె. ఎన్నయ్యా నిండా [illegible] [illegible]
యిర్యాటం తెరియవద్దా?

సూర్యం :

తెలుసులేవయ్యా. రేపు యిస్తామంటున్నాంగా. [illegible]
ఆనవారం. చెక్కు మారలేదు.

మురుగేశఅయ్యారు :

అహాహాహా! పెరియ బాంకరుదా [illegible]! [illegible]
[illegible] కుడు. నానుదా సొమ్ము సేద్దును.

సూర్యం :

(పచ్చివెలక్కాయ గొంతున పడ్డట్లుంది).

సుబ్రహ్మణ్యం :

(లేచి నిలబడి) ఎంతివ్వాలండి?

మురుగేశనయ్యారు :

ఇరువత్తంజి రూపాయిదా.

సుబ్రహ్మణ్యం :

లేపిస్తామంటున్నారుగా వెళ్ళిరండి.

మురుగేశఅయ్యరు :

ఇందమాదిరి ఎన్నిసార్లు సెప్పివుండలేదు?

సుబ్బారావు :

(చిరాగ్గా) లేపు తప్పకుండా యిస్తామంటుంటే ఎం[illegible] [illegible]లా గొడవచేస్తాను?

మురుగేశఅయ్యరు :

అదెల్లా సుబ్బిసూదస్వా. ఇప్పుడుకట్టాయం [illegible] [illegible]పలె. నానుదా వెళ్ళవలె. (పంచె బిగించాడు).

సుబ్రహ్మణ్యం :

(ఆదుర్దాగా) మరి నేను వెళ్ళివస్తా సుబ్బారా[illegible] [illegible]ంచెం బజారుపనుంది.

సుబ్బారావు :

మంచిదండి.

సుబ్రహ్మణ్యం :

వస్తా! సూర్యంగారూ!

సూర్యం :

అలాగేనండి.

సూర్యం :

అలాగేనండి. (సుబ్రహ్మణ్యం వెళ్ళిపోతాడు. సుబ్బా[illegible] రావు కృంగిపోయి [illegible] పడ్డాడు.)

మురుగేశఅయ్యరు :

ఎన్నయ్యా? ఏమిసెబుతురు?

సూర్యం :

ఏంటయ్యా చెప్పేది? ఆ పెద్దమనిషికుందా పరువు మర్యాదా లేకుండ. (విసురుగా అన్నాడు)

మురుగేశఅయ్యరు :

అబ్బో రొంబకోపందావుండింది. అంత అభిమానందా వుంటే, నా దుడ్డుదా యియ్యరాదా?

సూర్యం :

(కోపంగా) ఇస్తాలేపోవయ్యా.

సుబ్బారావు :

ఇదిగో అయ్యరుగారూ! రేపిస్తాం. వెళ్ళండి చంపక.

మురుగేశఅయ్యరు :

అదెల్లా ముడియాదప్పా. ఈ నిముసం దా యివ్వవలె.

సూర్యం :

(విసురుగా) ఏహెఫో! అసలు నీకిచ్చేదేంటి?

మురుగేశఅయ్యరు :

ఎన్నతంబీ? రొంబ తల బిరుసుదా సొల్లుతుండావ్?

సూర్యం :

మాటలు జాగ్రత్తగా రానీయ్ తెలిసిందా? (చొక్కా పైకి మడుస్తున్నాడు.)

మురుగేశఅయ్యరు :

(పంకాడు) సరిదా. నీదగ్గర దుడ్డుదా వసూలు సెయ్య కుంటే నానుమురుగేశ అయ్యరుదా కాదు. తెరియుమా?

సూర్యం :

ఏడ్చావ్ లే ఫో.

మురుగేశఅయ్యరు :

అదిదా సూర్దుకు (కోపంగా వెళ్ళిపోయాడు)

సుబ్బారావు :

అదేమిట్రా! మర్యాదగా సమాధానంచెప్పి పంపాలి గాని, పెడసరంగా మాట్లాడితే ఎట్లారా?

సూర్యం :

మెత్తగా మాట్లాడితే నెత్తికెక్కుతారు!

సుబ్బారావు :

ఈ కోపంతో వాడు బజార్లో నిలేస్తే?

సూర్యం :

ఏడ్చాడులేబోడి. అది సరేగాని, మీ చుట్టమేమిటో అల్లాంజూసుకొన్నాడు?

సుబ్బారావు :

ఉంటే డబ్బడుగుతా మనుకొన్నాడేమో పాపం!

సూర్యం :

ఇంతకీ ఎందుకొచ్చినట్లామహానుభావుడు?

సుబ్బారావు :

నాకు హితబోధ చెయ్యటానికి.

సూర్యం :

ఏ విషయంలో?

సుబ్బారావు :

నా భార్యాబిడ్డలను తీసుకొచ్చుకోవటం అవసరమట!

సూర్యం :

ఆయనకేమిటి బాధ?

సుబ్బారావు :

మా మామగారికి బావమరదికదూ? ఆయన చాలా యిబ్బంది పడుతున్నాడట. ఆయన తరఫున వకాల్తా తీసుకొని వచ్చాడు. (కొంచెమాగి) ఏమిటోరా సూర్యం! అంతా అయోమయంగా వుంది.

సూర్యం :

ఏమిటి?

సుబ్బారావు :

ఇక్కడ మన గొడవ యిలావుంది. ఎల్లుండి సాయంత్రానికి డబ్బివ్వకపోతే రామ్మూర్తిగారూరుకోడు.

సూర్యం :

బజారుకెళితే బాకీలవాళ్ళూరుకోరు.

సుబ్బారావు :

ఈ నెలాఖరునాటికి పెళ్ళాం బిడ్డల్ని తీసుకెళ్ళకుం

జరక్కపోతే, తనే స్వయంగావచ్చి వాళ్ళనిక్కడ వెళ్ళతానని మా మామ కబురుచేశాడు.

సూర్యం :

అదేమిటి?

సుబ్బారావు :

అవును. అదే చెప్పివెళ్ళాడు సుబ్రహ్మణ్యంగారు.

సూర్యం :

చచ్చాంరా బాబూ! ఎటువంటిమామను దొరికిం సావు? అంత బ్రూటట్రా ఆ పెద్దమనిషి!

సుబ్బారావు :

ఆయనన్నే పనేముందిరా? ఆయనమాత్రం ఎన్నా పోషిస్తాడు.

సూర్యం :

ఈ స్థితిలో నువ్వుమాత్రం ఎట్లాపోషిస్తావా అని?

సుబ్బారావు :

కట్టుకొన్న తర్వాత తప్పేదేముంటుంది. (క్షణం ఏమిటోరా వెధవ బ్రతుకులు! చచ్చిపోయినవాళ్ళే అదృ శులు! (ఒక్కక్షణం నిశ్శబ్దంగా వున్నారు).

సూర్యం :

ఇన్ని పత్రికలకు కధలు రాస్తుంటావుగదా, నిన్నె వాళ్ళెంతోమంది వున్నారే యిక్కడ: వాళ్ళెవ్వరూ నీ చెబితే కాస్తయినా సాయం చెయ్యరట్రా.

సుబ్బారావు

రచయిత బ్రతుకుమీద సానుభూతి చూపించే వ్యక్తులు లేరురా యీ దేశంలో. వాళ్ళకు కావలసినదల్లా వాళ్ళ పత్రికలు సేలవటం, లాభాలు రావటం. రచయిత చావు బ్రతుకులతో వాళ్ళకు నిమిత్తంలేదు. కావాలంటే నీవు రచయిత చచ్చిపోయిననాడు సమాచారం పెద్దక్షరాలతో ఆ వార్తను ప్రచురిస్తారు. గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతారు. వాడి కుటుంబానికి సానుభూతులందజేస్తారు. అంతే!

సూర్యం :

మనం కథలు పంపకపోతే అసలు పత్రిక లెక్కడుంటాయిరా?

సుబ్బారావు :

నువ్వు చాలా అమాయకుడివిరా సూర్యం. ఇంటింటికీ రచయిత. వీధి వీధికి మహా రచయితలు వెలుస్తున్న ఈ రోజుల్లో పత్రికలకు కథలే కరువవుతాయట్రా? తమ పేరు పత్రికల్లో కనబడితేనే చాలనుకొనేవాళ్ళు వేల సంఖ్యలో వున్నారీనాడు దేశంలో!

సూర్యం :

హుఁ! ఆఖరికి రచయిత స్థితి ఎంత హీనంగా తయారయ్యిందిరా సమాజంలో! (ఆవేదనగా) మరీ స్థితిలో ఎల్లా బ్రతకటంరా సుబ్బారావ్?

సుబ్బారావు :

బ్రతక్కపోతే దేనిలోనయినా దూకి చస్తాం. (ఆవే

మా ప్రస్తుత ప్రచురణలు

[illegible] కృతులు

[illegible]	(నాటకం)	1—8—0
[illegible]	,,	1—8—0
[illegible]	,,	1—8—0
[illegible]	(నాటికలు)	0—12—0
[illegible]	(నాటిక) [illegible]	0—12—0
[illegible]	(నాటిక) [illegible]	[illegible]

[illegible]

[illegible]	(నాటకం)	[illegible]
[illegible] భవనం	,,	1—8—0
[illegible]	(నాటిక)	0—12—0
ఎవరికి [illegible]	,,	0—12—0

[illegible] (స్త్రీపాత్ర లేని) రచనలు

[illegible]	(నాటిక)	0—12—0
[illegible]	,,	0—12—0
[illegible]	,,	0—12—0
[illegible]	,,	0—12—0
[illegible] ([illegible])		0—12—0

ప్రతులకు :

ఉదయ సాహితి పబ్లికేషన్స్,

విజయవాడ-1